స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

స్మైల్ దంత వైద్యశాల
సూపర్ స్పెషాలిటీ
ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు - 524003.
- కేవలం ఒకే ఒక్క రోజులో స్మైల్ డిజైనింగ్
- ఒక్క రోజులో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట
- ఒక్కరోజులో Teeth Whitening
- ఒక్కరోజులో పళ్ళ సెట్టు అమర్చుట
Ph : 0861 : 2330949, 2344693, 9246434447

# జమీన్ రైతు

సంపుటి : 79  సంచిక 6  8-2-2008  శుక్రవారం  16 పేజీలు  విడి ప్రతి : రూ. 5/-


a ★★★ hotel with 5 star comforts
D.R. UTTHAMA ★★★ HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

### తెలంగాణాపై ఢిల్లీ సమావేశాలతో...

# రాష్ట్ర కాంగ్రెస్‌లో గందరగోళం!

కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక తెలంగాణా ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చేసిందా? కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రిని పిలిచి మాట్లాడడంలో వుద్దేశ్యం ఏమిటి? ఆయన స్థాయి, ప్రతిష్ట పెంచడమా? లేక ఏదో ఒక నిర్ణయం తీసుకొని తీర వల్సిన సమయం వచ్చేసిందనే తొందరా? అసలే గందరగోళంలో పడి వున్న రాష్ట్ర రాజకీయాలను, ఈ వారం రోజులుగా ఢిల్లీలో జరిగిన పరిణామాలు మరింత అనిశ్చిత స్థితికి నెట్టి వేశాయి.

తెలంగాణా విషయంలో అమీ తుమీ తేల్చుకోవాలన్న పట్టుదలతో ఆ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. సోనియాగాంధీ దర్శన భాగ్యం లభించే వరకు అక్కడే తిష్ట వేస్తామని, వెనక్కు వచ్చే ప్రసక్తే లేదని శపథాలు చేశారు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వారికంటే ఒకరోజు ముందు ఢిల్లీ వెళ్లాడు. సోనియాగాంధీని కలిశాడు. రెండు గంటల పాటు 10, జనపథ్‌లో గడిపాడు. తెలంగాణా గురించి తనకున్న అభిప్రాయాలన్నీ కుండ బ్రద్దలు కొట్టినట్లు చెప్పాడు. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడం నాకు ఇష్టం లేదు. కాదు కూడదని మీరు ఇవ్వదలిస్తే, మీ ఇష్టం; రేపు ఎన్నికలలో పార్టీ గెలుపు ఓటముల బాధ్యత నాది కాదు. నా మాట విని, తెలంగాణా సమస్యను ప్రక్కన పెడితే, మళ్లీ అధికారంలోకి రావడానికి కావల్సిన సంఖ్యా బలాన్ని గెలిపించుకొని వచ్చే పూచీ నాది అని చెప్పాడట సోనియాగాంధీకి.

తొరవ 14వ పేజీలో

## రామోజీ మీద తీరని రాజశేఖరుడి కక్ష?

ఈనాడు అధినేత రామోజీరావు మీద ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కక్ష పెరుగుతున్నదే తప్ప తరగడం లేదు. ఆయన్ను రెండు రోజులైనా జైలులో పెట్టమని పోలీసు అధికారులను వత్తిడి చేస్తున్నాడని చెప్పున్నారు. విశాఖపట్నంలో ఒక చిన్న స్థలం వివాదంలో ఆయన్ను అరెస్టు చేయడానికి విశ్వప్రయత్నం చేశారు పోలీసులు. అది వీలు కాలేదు. దానితో మార్గదర్శి డిపాజిట్ల చెల్లింపు సమస్యను మళ్లీ తెర మీదకు తెచ్చారు.

అయితే తన ఆత్మగౌరవాన్ని

తొరవ 14వ పేజీలో

## నారాయణా... నువ్వు కూడా...

రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై అధిష్టానం ఆలోచన చేస్తున్నదని, మాజీ కేంద్ర మంత్రి శివశంకర్‌ను కొత్త ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం వుందని ఒక దినపత్రిక వ్రాసిన చెత్త వార్తకు సమాచారమంత్రి ఆనం రామనాయణరెడ్డి అతిగా స్పందించడం వైఎస్ శిబిరాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. శివశంకర్ క్రియాశీలక రాజకీయలలోకి రావడాన్ని తాను స్వాగతిస్తానని ప్రకటించాడు రామనారాయణ. తాడేపల్లిగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ, శివశంకర్ ఇందిరమ్మకు సన్నిహితుడని, చాలా అనుభవజ్ఞుడని, సీనియర్‌నేత అని పొగిడాడు. ఈ ప్రకటన ముఖ్యమంత్రి సన్నిహితులందరినీ బాధపెట్టింది. వారిలో కీలకమైన ఒక నాయకుడు రామనారాయణరెడ్డికి ఫోన్ చేసి, నువ్వు కూడా ఇటువంటి ప్రకటన ఇచ్చావా, చాలా థ్యాంక్స్ అని నిష్టూరమాడాడట. యూ టు బ్రూటస్... లాగా అన్నమాట.

శివశంకర్‌తో ఆనం కుటుంబానికి కొంత సంబంధాలున్నాయి. ఆర్టీసి సింహపురి రీజియన్ చైర్మన్‌గా వుండిన పూసల రంగయ్య, శివశంకర్ ప్రథమ శిష్యుడన్న సంగతి తెలిసిందే. ఆయన ఆనం సంజీవరెడ్డితో కూడా దగ్గరగా మెలిగేవాడు. ఆ రూపంలో శివశంకర్‌తో పరిచయాలు ఏర్పడ్డాయి ఆనం వారికి. అయితే ఇప్పుడు తాను ముఖ్యమంత్రికి నమ్మినబంటునని, తాను ఆయన మాట మీరక పోవడమే కాదు, ఆయన కూడా నెల్లూరు జిల్లాకు సంబంధించినంత వరకు తన మాట జవదాటడని గర్వంగా చెప్పుకొంటూ వుంటాడు రామనారాయణ. అందుకే తనకు మంత్రిత్వం వచ్చిందనీ చెప్పున్నాడు. రాజకీయ అనాథ వలె పడి వుండిన రామనారాయణను మంత్రిత్వ అందలం ఎక్కిస్తే, నాయకత్వం మార్పిడి అన్న పుకారు రేగగానే, ప్లేట్ ఫిరాయింపుకు తొందరపడే తీరులో ప్రకటన చేయడం ముఖ్యమంత్రి శిబిరాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది.

అయితే వారు అమాయకులు; తమకు ఉపయోగపడే వారి కాళ్ల మాత్రమే పిసకడం ఆనం వారి రాజకీయ విద్య. ఏ రోజు ఎవరితో పని వుంటే వారి ఒళ్లు మాలిష్ చేస్తారే తప్ప, నిన్న సహాయపడ్డారని ఏ మాత్రం సంకోచించక పోవడం వారి సహజ లక్షణం. దాన్ని తెలుసుకోలేక చాలామంది .చాలా సందర్భాలలో బోల్తావడ్డారు. ఇప్పుడు ఆ వంతు ముఖ్యమంత్రికి వచ్చింది, అంతే. శివశంకర్‌కు అవకాశం లేదని తేలిపోయింది కాబట్టి, నేడో రేపో ఆయన వంటి భ్రష్టుడు మరొకడు ఈ లోకంలో లేడని ఇదే ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన చేసి తీరుతాడు, చదవడానికి మనం సిద్ధంగా వుందాం.

WORLD GOLD COUNCIL
100 సంవత్సరాల విశ్వసనీయత
వెన్నంటి ఉంటే మీరు కొనుగోలు చేసే బంగారం
గురించి సందేహానికి తావే లేదు.




మీ బంగారానికి టాటా వంటి సంస్థ యొక్క మద్దతు ఉంటే, ఇక ఆ బంగారం యొక్క స్వచ్ఛత నిశ్చయంగా 100% అన్నమాటే. మా షోరూములో అడుగుపెట్టండి. మా కారెట్ మీటరుపై స్వయంగా తనిఖీ చేసుకోండి. మీరు మా వద్ద బంగారం కొనుగోలుకు చెల్లించిన సొమ్ముకు విలువే విలువ. మా మాట నమ్మండి.
గోల్డ్‌ప్లస్
GOLDPLUS from TATA
జ్యువెలరీ షోరూమ్
వ్యాపారాలు ప్రారంభం
14/301, మోహిని బిల్డింగ్స్, ఎ.సి.సెంటర్, ట్రంక్ రోడ్, నెల్లూరు. Ph: 0861-3209278.

స్థాపితం: 1949  ఫోన్: 2329622
కళ్యాణ శుభకార్యములకు విచ్చేయండి!
కంచి, ధర్మవరం, వెంకటగిరి మరియు ఫ్యాన్సీ చీరలు సరసమైన ధరలకు...
మోహిని స్టోర్స్
ట్రంక్‌రోడ్డు - నెల్లూరు.

### లోపలి పేజీల్లో...

- మేయర్‌పై ముఖ్యమంత్రి సానుభూతి.
- రికార్డు డ్యాన్సర్ల వెతలు.
- వివేకా వలలో పడని సోమిరెడ్డి.
- ట్రాఫిక్ ఎస్ఐల సంపాదన లక్షల్లో...
- నెల్లూరులో నకిలీ కరెన్సీ.
- కృష్ణార్జున - పరమరోత.

# మేయర్ ఆవేదనకు ముఖ్యమంత్రి సానుభూతి!

నెల్లూరు కార్పొరేషన్ వ్యవహారాలు ముఖ్యమంత్రి వరకు వెళ్లాయి. మేయర్ పులిమి శైలజారెడ్డి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రితోపాటుగా ఆయనకు సన్నిహితులైన మంత్రులు, కాంగ్రెస్ నేతలందరినీ కలిసి వాస్తవ పరిస్థితి వివరించారట. అయితే ఆమె చెప్పక ముందే వారికి నెల్లూరు వ్యవహారాలు తెలిసి ఉండడం విశేషం. నిన్ను తప్పించి, భానుశ్రీని ఆ స్థానంలోకి తేవాలని చూస్తున్నాడట కదా మీ ఎమ్మెల్యే అని ఆమెను ఎదురు ప్రశ్నించారట కాంగ్రెస్ పెద్దలు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సైతం నీ సమస్యలు నాకు తెలుసమ్మా అని సానుభూతి వ్యక్తం చేశారట. త్వరలోనే అన్నీ చక్కదిద్దుతాను, నువ్వేమీ ఆవేదన చెందబాకు అని కళ్లనీళ్లు తుడిచి పంపాడట.

మేయర్ పులిమిశైలజను పదవి నుంచి దింపి వేస్తున్నాననే ప్రచారం మొదలుపెట్టాడు ఇటీవల ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. ఆమెను భయపెట్టడానికి కార్పొరేటర్ల సంతకాల సేకరణ సైతం జరిపించాడు. గతంలో శ్రీరామ మాలకొండయ్యను తీసివేసినట్లే మేయర్‌కు కూడా ఉద్వాసన

> **త్వరలోనే అన్నీ చక్కదిద్దుతాను; నువ్వేమీ ఆవేదన చెందబాకు అని భరోసా.**

చెప్తారన్నది వివేకాప్రచారం. అయితే అది సాధ్యం కాదన్న సంగతి ఆయనకూ తెలుసు. శ్రీరామ మాలకొండయ్య కాంగ్రెస్ పక్షంగా గెలిచాడు. ఆ వెంటనే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడింది. అందువల్ల తొలగింపు వీలైంది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఎన్నికైన మునిసిపల్ కార్పొరేషన్ రద్దు చేయడం అంత సులభం కాదు. అది వీలయ్యే పనైతే, తెలుగుదేశం మేయర్ గెలిచిన చోట్లల్లా రద్దు జరిగిపోవాలి కదా? పైగా నెల్లూరు మేయర్ ప్రధాన సమస్య, తనకు పనిచేసే అవకాశం దొరకడం లేదన్నది. ఆమె గెలిచి రెండేళ్లు దాటిపోతుంటే, ఈ నాటికి ఆమెకు ఒక్క ఫైల్ పంపడం లేదు అధికారులు. ఒక్క సమావేశం జరపనివ్వడం లేదు. ఒకవేళ ఆమె చొరవ తీసుకొని సమావేశం పెట్టినా ఆ సమయానికి కమీషనర్ సెలవుపెట్టి వెళ్లి పోతాడు. మినిట్స్ బుక్ కనపడకుండా దాచేస్తారు. స్టాండింగ్ కమిటీ ఏర్పాటు నిరోధిస్తున్నారు. భానుశ్రీ, ఆనం జయకుమార్‌రెడ్డి చేసే కాంట్రాక్ట్ పనులను మాత్రమే అనుమతిస్తున్నారు. తతిమా టెండర్లు, కాంట్రాక్ట్‌లు అడుగు ముందుకు పడవు. ఒకవేళ సాహసించి పనిచేసినా బిల్లులు రావు. శానిటరి సిబ్బంది కానీ, రెవిన్యూ సిబ్బంది కానీ, ఇంజనీరింగ్ అధికారులు కానీ మేయర్ చాంబర్‌లోకి వెళ్లకూడదు; ఆమె జరిపే సమీక్షా సమావేశాలకు హాజరు కాకుడదు. ఒకవేళ

తొరవ 14వ పేజీలో


Tin : 28733647273
అమ్మ ఫర్నిచర్స్
A HOUSE OF LIFE STYLE FURNITURE
All Credit Cards Accepted
Cell : 9246435616, 9849495615

పిడతాపోలూరు,
పరిసర గ్రామాల విద్యార్థులు మరియు
వారి తల్లిదండ్రుల కోరిక మేరకు...
పిడతాపోలూరులోని
మా రెసిడెన్షియల్ క్యాంపస్ నందు
ఈ విద్యా సంవత్సరం (2008-09) నుండి
RACE & HIGH SCHOOL
towards excellence through education
డే-స్కూల్స్
ప్రారంభిస్తున్నామని
తెలియజేయుటకు సంతోషిస్తున్నాం
RACE : Play to 5th Class
HIGH SCHOOL : 6th to 10th Class
లకు ప్రవేశం కలదు
పూర్తి వివరములకు : 9248048099
K.V. Ratnam
Founder Director

వాలెంటైన్స్ డే స్పెషల
DVD - 50/-, VCD - 25/- రూపాలు మాత్రమే
అన్ని రకముల DVD, VCD లు
హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును. పాత, కొత్త తెలుగు,
హింది సినిమాలు దొరకు ప్రత్యేక షోరూం.
లక్ష్మి ఎలక్ట్రానిక్స్ & మ్యూజిక్ వరల్డ్
Opp: మధుర స్వీట్స్ - సుబేదార్‌పేట,
నెల్లూరు. సెల్ : 9966160888

వాలెంటైన్స్ డే ఎందుకు?
Gift Paradise - Opp: VRC Ground.
Cell : 93911 90699

వాలెంటైన్స్ డే ఆఫర్
మహతీస్ గిఫ్ట్‌పార్క్
Your's MAHATHEE'S GIFT PARK
Ravi : 9848397883

Valentine's Day Special
HOT N SPICY
Visit for PIZZAs BURGERs HOT DOGs CHATs PASTRYs
"Thrust that never shakes
Quality that never Fails"
Address: 16-2-447, Srinivasa Agraharam, Opp: PTG Petrol Bunk,
Mini Bye-pass Road, Nellore Ph. 3200916



# మహిళాభ్యున్నతికి కృషి!

వెంకటగిరి నియోజక వర్గంలో నాలుగవ విడత భూ పంపిణీ కార్యక్రమం జనవరి నెల చివరి వారంలో జరిగింది. మహిళా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ ఈ కార్యక్రమానికి విచ్చేసి భూ పంపిణీ చేపట్టారు. మొత్తం 733 మందికి గానూ 835 ఎకరాలను పంచి పెట్టారు. దీనికి సంబంధించి పట్టాలు, పాసు పుస్తకాలను ఆమె లబ్దిదారులకు

### రాజ్యలక్ష్మమ్మ వెల్లడి

అందజేశారు. దీంతోపాటుగా ముప్పై లక్షల రూపాయల మేర రుణాలను చెక్కుల రూపంలో అందజేశారు. 1303 మంది పొదుపు గ్రూపుల్లోని మహిళలు సబ్సిడీతో కూడిన రుణాలను అందుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, వారి ఆర్థికాభివృద్ధికి అన్నిరకాల చర్యలు చేపడుతున్నదని మంత్రి వివరించారు. లబ్దిదారులైన మహిళలు ప్రభుత్వ పథకాలను గ్రామాలలోని ఇతరులకు తెలపాలి. వారిని చైతన్య వంతులను చేయాలి. స్వయం ఉపాధి పొందేలా

తొరవ 14వ పేజీలో



నెల్లూరు అంబేద్కర్ భవన్‌లో జరిగిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ సమావేశంలో వేదికపై ఆశీనులైన ఎమ్మార్పీఎస్ నేత మందా కృష్ణమాదిగ, సంతనూతలపాడు ఎమ్మెల్యే ధారా సాంబయ్య తదితరులు.

# అసంపూర్తిగా రోడ్ల పనులు!

వెంకటగిరి పట్టణంలో అభివృద్ధి పనుల తీరు ఒకడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కు అన్న చందంగా వుంది. పట్టణ పరిధిలోని గ్రామాలను కలుపుతూ పలు సిమెంట్ రోడ్లను అధికారులు నిర్మించారు. ఎంత చేసినా, ఎన్ని రోడ్లు నిర్మించినా చిన్న పాటి వర్షం వచ్చిందంటే మాత్రం రోడ్ల పైన మురుగునీరు చేరి నడవాలంటేనే

### చేనేత కార్మికులకు ఇబ్బంది

ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొనింది. దీనికి కారణం రోడ్డు వెంబడి సైడు కాలువలు నిర్మించక పోవడమే. లక్షలు ఖర్చుపెట్టి రోడ్లను నిర్మిస్తున్న అధికారులు, పాలకులు కాలువల నిర్మాణ విషయం పట్టించుకోక పోవడంతో వెంకటగిరి పట్టణ ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా వున్నాయి. 23 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం కల్గిన వెంకటగిరి, పట్టణంలో 22 కిలోమీటర్ల వరకు రోడ్డుకు రెండువైపులా గ్రావెల్‌తో సైడ్ బరమ్స్, సైడు కాలువల నిర్మాణం

తొరవ 14వ పేజీలో

# రాపూరు - వెంకటగిరి రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

గత కొన్నేళ్లుగా పాడైపోయి, ప్రయాణీకులకు నరకం చూపిస్తున్న రాపూరు-వెంకటగిరి రోడ్డుకు మహర్దశ పట్టింది. 12కోట్ల రూపాయలతో రాపూరు రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పనులు ఊపందుకొంటున్నాయి. మొదటి విడతగా 4.90కోట్లతో వెలికల్లు దళితవాడ వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మించారు. ఇటీవలే మంత్రి రాజ్యలక్ష్మమ్మ ఈ రోడ్డును డక్కిలిలో ప్రారంభించారు. రెండవవిడతగా 7.50 కోట్లతో 13 కిలోమీటర్ల మేర రోడ్డును నిర్మించాల్సి వుంది. గత పది

### జనార్ధనరెడ్డి చొరవతో మొదటి విడత పూర్తి

సంవత్సరాలుగా ఈ రోడ్డు దుస్థితిని ప్రజలు అధికార్లకు, ప్రజా ప్రతినిధులకు తెలిపినా పట్టించుకోలేదు. ఇటీవల వాకాడు వద్ద నక్సల్స్ మందుపాతర పేలుడులో డక్కిలి మండలం వెంబలూరు గ్రామానికి చెందిన దశయ్య మృతి చెందడం తెలిసిందే. ఆయన కర్మక్రియలకు హాజరైన సందర్భంగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ప్రత్యక్షంగా రోడ్డు ఎంత దెబ్బతినివుందో చూడడంతో ఈ రోడ్డుకు మహర్దశ పట్టింది. కాంట్రాక్టర్ గంగా ప్రసాద్‌ను జనార్ధన్ రెడ్డి ఆదేశించడంతో త్వరితంగా ఈ రోడ్డు వాడుకలోకి వచ్చేలా చేశారు. గతంలో ఇద్దరు కాంట్రాక్టర్లు నష్టం వస్తుందని విరమించుకొన్నా గంగా ప్రసాద్ దీనిని మొదటి విడత పూర్తి చేశాడు.




నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన క్యాన్సర్ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, జెఎస్.రెడ్డి తదితరులు.



నెల్లూరు పొగతోటలో షైన్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, నారాయణ హాస్పిటల్స్ సిఇఓ పట్టాభి, డాక్టర్‌కొండారెడ్డి, హాస్పిటల్ అధినేత డాక్టర్ మహమ్మద్ ఆలీ వున్నారు.

# కడుపుమండిన పొగాకు రైతులు

ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడం, వివిధ కంపెనీలకు చెంది ,బయ్యర్లు సిండికేట్‌గా ఏర్పడి తమను దగా చేస్తున్నారని గ్రహించిన రైతన్న ఆగ్రహించాడు. కలిగిరి పొగాకు వేలం కేంద్రంలో జనవరి 31న ఈ సంఘటన చోటుచేసుకొంది. మెట్టప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పొగాకు సాగుచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో అన్నదాతల కడుపు మండింది. పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రారంభం కాగానే ప్రతి ఏడాదిలాగే లక్ష్మీపురం గ్రామ పొగాకు బేళ్లను పూజలో వుంచి

### గిట్టుబాటు ధర కోసం పోరాటం

అనంతరం వేలంపాట ప్రారంభించారు. 45 బేళ్లను కిలో 63 రూపాయల నుండి వేలం ప్రారంభించినా ధర పెరగక పోవడం, కంపెనీల ప్రతినిధులు సిండికేట్‌గా మారి బేళ్లను దేజక్కించుకొనే ప్రయత్నం చేయడంతో రైతులు ఆగ్రహించారు. బయ్యర్లు కలసికట్టుగా ధరను పెంచకుండా ఆరువేల రూపాయల పైన పెరగకుండా చూడటం వల్ల

తొరవ 14వ పేజీలో

# చిలకలమర్రి హాస్టల్‌లో సమస్యల తిష్ట!

సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తామని, విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా అవి మాటలకే పరిమితం అవుతున్నాయి తప్ప ఆచరణలో వుండడం లేదు. అనంతసాగరం మండలం చిలకలమర్రి బిసి బాలుర వసతి గృహాన్ని చూస్తే వసతి గృహాల్లో విద్యార్థులు పడుతున్న బాధలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. 70 మందికి పైగా విద్యార్థులు వున్న ఈ హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. మరుగుదొడ్లు, స్నానాల

### విద్యార్థుల పాట్లు వర్ణనాతీతం!

గదులు లేక విద్యార్థులు పడుతున్న అగచాట్లు వర్ణనాతీతం. అంత మందికి కలిపి కేవలం రెండు గదులే వుండడంతో విద్యార్థులు కుక్కినట్లు వుంటున్నారు. వంటగది శిథిలమై వుండటం, ఉప్పునీరు కారణంగా పిల్లలు బాధలు పడుతున్నారు. బిసి సంక్షేమ శాఖ నూతన భవనానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేసి రెండేళ్లు కావ

తొరవ 14వ పేజీలో



నెల్లూరు సర్వోదయ కాలేజీలో జరిగిన చేనేత కార్మిక సదస్సులో మాజీ మంత్రి రమణ, రాష్ట్ర మంత్రి హనుమంతరావు, ఎమ్మెల్సీ బాదాటి రాఘయ్య, బిజెపి నేత వరదయ్య తదితరులున్నారు.

# ఇసుక రవాణా ఆగేట్లు లేదు!



జొన్నవాడ ఇసుక రీచ్‌లో చెన్నై లారీలు.

జొన్నవాడ ఇసుక రీచ్ నుంచి చెన్నైకు అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఈ విషయమై చర్చ జరిగినా, కలెక్టర్ ఈ అక్రమ రవాణా ఆపమని ఆదేశించినా, ఉన్నతాధికారులకు ఈ విషయమై నివేదిక పంపినా భూగర్భ గనుల శాఖ, రవాణా శాఖాధికారుల్లో చలనమే కనిపించడం లేదు. పైపెచ్చు ఈ అక్రమ ఇసుక

**ఉన్నతాధికారులకు అవమానంగా లేదా?**

లారీలు జొన్నవాడ నుంచి బయలుదేరి నెల్లూరు కలెక్టర్, ఎస్పీ బంగళా మీదుగానే చెన్నైకు సాగిపోతున్నాయి. ఇసుక స్మగ్లర్లు గత ఆరేడు నెలల్లో కోటీశ్వరులుగా మారిపోయారు. పెన్నానది నుంచి అధిక లోడు ఇసుకను తడకు తీసుకెళ్తున్నట్లు బిల్లుల్లో పేర్కొని వుంటారు. కానీ ఈ ఇసుక లారీలు చెన్నై పరిసర ప్రాంతం రెడ్ హిల్స్ వరకు యదేచ్ఛగా దూసుక పోతున్నాయి. జాతీయ రహదారిపై రవాణా, భూగర్భ గనులు, పోలీసు అధికారులు ప్రత్యేక వాహనాల్లో పహారా కాస్తుంటారు. తడ దగ్గర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టు వుంది. అప్పుడప్పుడు విజిలెన్స్ అధికారులు తనిఖీలకు బయలుదేరుతారు. కానీ వీరెవ్వరికీ ఇసుక లారీలు కనపడకుండా పోవడానికి స్మగ్లర్లు ఇస్తున్న లంచాలే కారణమని తడుము కోకుండా చెప్పేయవచ్చు.

ఎస్పీ మల్లారెడ్డి ఒకటికి రెండు సార్లు ఇసుక లారీలను పట్టుకొన్నారు. పోలీసులకన్నా ఈ వ్యవహారంపై రవాణా, భూగర్భ గనుల శాఖలకు ఎక్కువ అధికారాలున్నాయట. ఇసుక లారీలను తరలించే వారిపై స్మగ్లింగ్ యాక్ట్ కింద కేసులు పెట్టమని కలెక్టర్ సలహా ఇచ్చినా పట్టించుకోవడం లేదు. తడ ఎమ్మార్వో అనుమతి లేకుండా చెన్నైకు ఇసుక వెళ్లకూడదు. అయినా వెళ్తుంది. ఇసుక అక్రమ రవాణాను ఆపలేక పోయినందుకు రెవిన్యూ, పోలీసు, రవాణా, భూగర్భ గనుల శాఖాధికారులపై ప్రభుత్వం స్మగ్లింగ్ కేసులు నమోదుచేస్తే తప్ప ఈ వ్యవహారంలో మార్పు వుండదనొచ్చు.




లంచమిస్తేనే పని జరుగుతుందిక్కడ!

# తీరుమారని రవాణాశాఖ

నెల్లూరు రవాణాశాఖ కార్యాలయంపై ఏసిబి అధికారులు దాడులు జరిపినా, కేసులు పెట్టినా సిబ్బందిలో ఇసుమంతైనా మార్పు కానరావడం లేదు. దున్నపోతు మీద వర్షంపడిన చందంగా కార్యాలయ సిబ్బంది అవినీతి బాటనే నడుస్తున్నారు. వినియోగదారులకు సత్వర సాయం అందించను ఏర్పాటు చేసిన కంప్యూటర్ విధానం, నిఘా కెమెరాలను ప్రక్కకు తిప్పి, రాష్ట్రంలో ఎక్కడాలేనట్లు ప్రైవేటు వ్యక్తులను పెట్టుకొని లంచాల తతంగమంతా పూర్తి కానిస్తున్నారు. ఎవరెన్ని మాట్లాడుకున్నా వెహికల్ లైసెన్సు రెన్యువల్‌కు 250 రూపాయలు, ఆటోల రిజిస్ట్రేషన్‌కు 200, లారీల రిజిస్ట్రేషన్‌కు 1250, నేషనల్ పర్మిట్ దరఖాస్తుకు 350, బస్సు రిజిస్ట్రేషన్‌కు 2600 రూపాయలు ఫిక్స్‌డ్ లంచంగా వసూలు చేస్తున్నారు. ఈ మొత్తం కాకుండా

**ఆఫీసులో లంచాల జమానా!**

ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు యధావిధిగా చెల్లిస్తేనే రవాణాశాఖాధికారి కార్యాలయంలో పనులు జరుగుతాయి. ఇంతటితో ఆగకుండా ఏదైనా వాహనానికి సంబంధించి రవాణా శాఖాధికారులు కేసు బుక్ చేస్తే ముందు వాహన దారుని భయపెట్టేస్తారు. పెద్ద మొత్తం కట్టాలంటారు. వాహనదారుడు నెత్తి నోరు బాదుకొన్నాక ఓ ఫిక్స్‌డ్ మొత్తం తీసుకొని రసీదు సైతం ఇవ్వక పంపేస్తారు.

రెండేళ్ల క్రితం నెల్లూరు ఉప రవాణా కమీషనర్ కార్యాలయంపై ఏసిబి అధికారులు దాడి చేసినప్పుడు ఏడుగురు సిబ్బంది నగదుతో పట్టుబడ్డారు. వీరి వద్ద ఆ సమయంలో వున్న ప్రైవేటు వ్యక్తులపై కూడా ఏసిబి కేసులు నమోదు చేసింది. అయినా సిబ్బందిలో భయం, భక్తి లేదు. రవాణా శాఖ కార్యాలయం వద్ద వుండే హరి

తొరవ 14వ పేజీలో



నెల్లూరు కుమ్మరివీధిలోని దర్గా వద్ద గంధ మహోత్సవం సందర్భంగా సందడి.



సర్వోదయలో విద్యార్థులేరీ?

# సంక్షోభంలో ఎయిడెడ్ విద్యాసంస్థలు

ఎయిడెడ్ విద్యాసంస్థలు సంక్షోభంలో కూరుకపోతున్నాయి. సాంప్రదాయ కోర్సులకు పరిమితం కావడం, విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం, ఆశించిన ఫలితాలు రాకపోవడం, ఏళ్ల తరబడి అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడం తదితర కారణాలవల్ల ఎయిడెడ్ విద్యాసంస్థలు కుంటి నడకన నడుస్తున్నాయి. జిల్లాలో ఎనిమిది ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, మూడు ఇంటర్, డిగ్రీ అనుబంధ కళాశాలలున్నాయి. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకోను ఇవే ఆధారం. ప్రభుత్వంతోపాటు ఇక్కడ పనిచేసే లెక్చరర్లు ఎయిడెడ్ విద్యా సంస్థలను చేజేతులా నాశనం చేస్తున్నారు. వీరంతా పని చేయడం మానేసి జల్సాగా జీతాలు తీసుకోవడానికి అలవాటు పడిపోయారు. నెల్లూరు సర్వోదయా కాలేజీలో బి.కాం ఆంగ్ల మాధ్యమంలో 10 మంది

**సామాన్యులు చదువుకొనేదెట్లా?**

లోపు విద్యార్థులున్నారు. అయితే వీరికి బోధించేందుకు ఆరుగురు సీనియర్ అధ్యాపకులున్నారు. ఇంటర్మీడియట్‌లో ఈ కళాశాలలో 75 మంది విద్యార్థులే వున్నారు. వి.ఆర్.కళాశాలలో జూనియర్ ఇంటర్ పరీక్షలకు గత ఏడాది కేవలం 296 మందే హాజరయ్యారు. కళాశాల యాజమాన్యాలు ఏదో దురుద్దేశ్యంతో సంస్థలను సంక్షోంభంలో నెట్టివేస్తున్నాయని లెక్చరర్లు చెబుతుంటే, ఆ విధంగా తాము ఎందుకు చేస్తామన్నది కళాశాలల యాజమాన్యాల వాదన. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో రీ కన్‌స్ట్రక్టడ్ కోర్సులు ప్రవేశపెడుతున్నామన్న ప్రభుత్వ వాగ్దానం భంగమయ్యింది. కళాశాల నిర్వహణకు ప్రభుత్వం చిల్లిగవ్వ ఇవ్వకపోవడం వంటి విషయాలన్నీ పేద, మధ్యతరగతి విద్యార్థులకు పై చదువును దూరం చేయడమేనని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# నెల్లూరులో నకిలీ కరెన్సీ

నెల్లూరు, కోవూరులలో నకిలీ వెయ్యి, ఐదు వందల రూపాయల నోట్ల చలామణి జోరుగా సాగుతుంది. నకిలీకి అసలుకు తేడా పెద్దగా లేకపోవడంతో వీటి చలామణి అడ్డు ఆపు లేకుండా పోయిందనాలి. బ్యాంకుల్లోనూ నకిలీ నోట్లు దర్జాగా ఇచ్చేస్తూ తిరిగి కట్టేటప్పుడు ఇది చెల్లని నోటు అని మర్యాదగా వ్రాసి ఇచ్చేస్తున్నారు. కోవూరు మండలం లేబూరు గ్రామానికి చెందిన కుంకాల శ్రీనివాసులు నెల్లూరులోని ఓ జాతీయ బ్యాంకు ద్వారా ఇటీవల వెయ్యి రూపాయల నోటు తీసుకొన్నారు. దాన్ని ఓ రెండు రోజుల తర్వాత మరో బ్యాంకులో మార్చడానికి ప్రయత్నించగా నకిలీ నోటని బ్యాంకు సిబ్బంది వ్రాసిచ్చారు. దీంతో అతను లబోదిబోమంటూ నోటు ఇచ్చిన బ్యాంకు సిబ్బంది అడగ్గా; పోపో అన్నారట. నకిలీ నోట్లు మార్చే వ్యక్తులు దొరికితే దొంగలు దొరకపోతే దొరల్లా చలామణి అవుతుంటే; వీటిని తీసుకొన్న అమాయకులు మాత్రం అల్లాడి పోతున్నారు. పోలీసు ఈ విషయమై దర్యాప్తుకు చేస్తే బాగుంటుంది.

# బాగా సంపాదిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐలు!




అవినీతి అడ్డాగా మారిన నెల్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సిఐ లేకపోవడంతో ఆ విభాగంలో పనిచేసే ఇద్దరు ట్రాఫిక్ ఎస్ఐల ఇష్టారాజ్యంగా మారింది. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ట్రాఫిక్ విభాగంలో పనిచేసే ఇద్దరు ఎస్ఐలు నెలసరి చెరి మూడు లక్షల రూపాయలు లంచాలు సంపాదిస్తున్నారు. మూడో కంటికి తెలియకుండా

## సిఐ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వసూళ్లు!

కుర్రవాళ్లయిన ఈ ఎస్ఐలు హుషారుగా ఈ సంపాదనలో మునిగి తేలుతున్నారు. అనంతపురం జిల్లా ఓబులాపురం నుంచి ఇనుప ఖనిజాన్ని కృష్ణాపట్నం ఓడరేవుకు తరలిస్తున్న లారీలు ఈ ఎస్ఐల పాలిట వరప్రసాదంగా మారాయి. వాస్తవానికి ఈ లారీలు బుచ్చి, సాలుచింతల, కోవూరు మీదుగా జాతీయ రహదారి ఎక్కి వెంకటాచలం, సర్వేపల్లి మీదుగా కృష్ణాపట్నం చేరాలి. ఈ విధంగా పయనిస్తే అదనంగా 40 కిలో మీటర్ల దూరం పెరుగుతుంది. ఈ విధంగా కాకుండా కోవూరు నుంచి నెల్లూరు వెంకటేశ్వరపురం మినీ బైపాస్ రోడ్డులో నుంచి లారీలు ముత్తుకూరు రోడ్డు ఎక్కేస్తే ప్రయాణసమయం కలసి వస్తుంది. రాత్రివేళల్లో కుమ్ముదుమ్ముగా నడిచే ఈ లారీల పట్ల చూసీచూడనట్లు వ్యవహరించను ఇన్‌ఛార్జిలుగా వున్న ఈ ట్రాఫిక్ ఎస్ఐలకు ఈ మొత్తాలు ఇస్తున్నట్లు తెలిసింది. ట్రాఫిక్ సిఐగా పని చేసే వ్యక్తికి వ్యాపార సంస్థల నుంచి, సిటీ బస్సుల నుంచి ప్రతి నెల రెండు లక్షల రూపాయలు మామూళ్లుగా అందుతాయి. ఎనిమిది నెలలుగా ట్రాఫిక్ సిఐ లేకపోవడంతో ఈ అక్రమ సంపాదన కూడా ఇద్దరు ఇన్‌ఛార్జ్ ఎస్ఐలే తీసుకొంటున్నారట.

ఇది ఇలా వుండగా నగరంలో

తొరవ 14వ పేజీలో




నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన సేతురామిరెడ్డి జన్మదినోత్సవ వేడుకల వేదికపై డాక్టర్ జెట్టి శేషారెడ్డి, ఎమ్మెల్యే వివేకా, జక్కా వెంకయ్య, మంత్రి రాజ్యలక్ష్మమ్మ, న్యాయవాది అనంతరామయ్య, వెంకయ్య నాయుడు, చంద్రమోహన్‌రెడ్డిలు.

# వివేకా వలలో పడని చంద్రమోహన్‌రెడ్డి!

గత కొన్ని రోజులుగా యోగా సాధనలో వున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలో మార్పు ప్రస్ఫుటంగా కనపడుతుంది. 1వ తేదీ టౌన్‌హాల్‌లో జరిగిన గండవరం సేతురామిరెడ్డి 80వ జన్మదినోత్సవ వేడుకల్లో ఈ విషయం మరింత స్పష్టంగా తేటతెల్లమయ్యింది. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ నాయకుడు వెంకయ్యనాయుడు, మహిళా మంత్రి రాజ్యలక్ష్మమ్మ, నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జక్కా వెంకయ్య, సీనియర్ న్యాయవాది అనంతరామయ్య తదితరులంతా హాజరయ్యారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి తన సహజధోరణిలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో చనువుగా వుండేందుకు, మాట కలిపేందుకు ప్రయత్నించాడు. కానీ చంద్రమోహన్‌రెడ్డి ఆయన

## సేతురామిరెడ్డి సన్మానసభలో విశేషం

వలలో పడలేదు. చివరకు అతిథులను స్టేజి మీదకు పిలిచే సమయంలోనూ వివేకా మరోసారి చంద్రమోహన్‌రెడ్డిని 'రా' నాప్రక్కన కూర్చో అని పిలిచినా... వద్దొద్దు... నేను నాయుడు గారి ప్రక్కనే కూర్చొంటానని వెళ్లి కూర్చొన్నాడాయన. ఈ వ్యవహారం చూస్తున్న సభికులు నవ్వుకోవడం కనిపించింది.

ఉపన్యాసంలోనూ చంద్రమోహన్ రెడ్డి తీరు మారింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ సేతురామిరెడ్డి కౌన్సిలర్‌గా వున్నప్పుడు నవాబుపేటలో వేయించిన రోడ్డు నేటికీ చెక్కు చెదరలేదు. ఇప్పుడు వేస్తున్న సిమెంటు రోడ్లు వేసిన నాలుగు రోజులకే దెబ్బతిని పోతున్నాయి. ఈ వ్యాఖ్య నేను ఎవరినీ ఉద్దేశించి చేయడం లేదని ఆయన చెప్పడం విన్న వారంతా ఏందబ్బా... చంద్రమోహన్‌రెడ్డి ఈవిధంగా మాట్లాడుతున్నారని గుసగుసలాడుకోవడం కన్పించింది.




నిత్యం వార్తల్లో వుండే కార్యాలయాన్ని నేను.

# కార్పొరేషన్‌లో మరో స్వాహా పర్వం

నెల్లూరు కార్పొరేషన్‌లో మాదిరి మరెక్కడా అన్ని విభాగాల్లో అవినీతి అక్రమాలు జరగవనాలి. తాజాగా మరో కుంభకోణం బయటపడి కార్పొరేషన్‌ను వార్తల్లో నిలిపింది. కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులకు 2001 సంవత్సరం నుంచి ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమచేయాల్సిన ఐదు కోట్ల రూపాయలను జమచేయకపోవడం వల్ల ఈ మొత్తాన్ని రికవరీ చేసేవరకు కార్పొరేషన్ ఎటువంటి నిధులు వినియోగించ రాదంటూ పిఎఫ్ కమీషనర్ బ్యాంకు లావాదేవీలన్నింటిపై ఆంక్షలు విధించారు. దీంతో కార్పొరేషన్ ఆర్థిక లావాదేవీలన్నీ నిలచిపోయాయి. కార్పొరేషన్ ఉద్యోగుల తాలుకా ఎల్‌ఐసి వద్దులోని కోటి రూపాయలు, ఇతర చెల్లింపులు మరో 60 లక్షలకు లెక్కలు తేలడం లేదు. సిబ్బందికి నాలుగు కోట్లు జీతాలు కార్పొరేషన్ బకాయి పడి వుంది. కాంట్రాక్టర్లకు ఐదు కోట్ల రూపాయలు వివిధ పనులు చేసిన నిమిత్తం చెల్లించాలి. పిఎఫ్ కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వుల వల్ల సాధారణ నిధులు, ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మంజూరు చేసిన నిధులు వినియోగించుకొనే అవకాశం లేకుండా పోయింది. కమీషన్ల కక్కుర్తి కోసమైనా అధికారులపై ప్రజా ప్రతినిధులు వత్తిడిచేసి ఈ నిబంధన సడలింపచేస్తారన్న ధైర్యం కాంట్రాక్టర్లలో వుంది.

# సిటీ బస్సుల్లో జేబు దొంగలు




బస్సు క్రిక్కిరిస్తే దొంగలకు పండుగే

నెల్లూరు నగరంలో తిరిగే సిటీ బస్సుల్లో జేబు దొంగల బెడద ఎక్కువయ్యింది. ప్రతిరోజు కనీసం 20 మంది జేబు దొంగల బారినపడి జేబులు ఖాళీ చేయించుకొంటున్నారు. నెల్లూరు నుంచి నరుకూరు, కొత్తూరు, కోవూరు వెళ్లే బస్సుల్లో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి. రద్దీగా వున్న బస్సును చూసుకొని నలుగురు దొంగలు ఒకేసారి బస్సు ఎక్కుతారు. ఆదమరచి వున్న వ్యక్తి జేబు ఖాళీ చేసేస్తారు. ఎవరైనా ఈ విషయాన్ని గమనించి గొడవచేస్తే మిగిలిన ముగ్గురు దొంగలు ప్రయాణికుల్లా వ్యవహరించి అతన్ని రక్షించే ప్రయత్నం చేస్తారు. దొంగిలించిన సొమ్ముతో దొంగలు జల్సా చేస్తారు. జేబు దొంగల విష

## పోలీసులు పట్టుకోలేరా?

యమై పోలీసులకు ఫిర్యాదు చేయను వెళ్తే యక్ష ప్రశ్నలతో చంపేస్తారని ఇటీవల సిటీ బస్సులో ఐదువేల రూపాయలు పోగొట్టుకొన్న కోవూరువాసి రామచంద్రయ్య వాపోయారు.

నగరంలో ఆర్టీసి బస్టాండ్, విఆర్‌సి, గాంధీబొమ్మ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేటతోపాటు సినిమాహాళ్ల వద్ద కూడా జేబు దొంగతనాలు జరుగుతూనే వున్నాయి. ఆర్ ఆర్ వీధిలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు మాయమైపోతున్నాయి. సిసిఎస్, త్రీటౌన్ పోలీసులు ఇక్కడే మఫ్టీలో డ్యూటీలు చేస్తున్నట్లు రికార్డుల్లో వుంటుంది. కానీ వీరెందువల్ల దొంగలను పట్టుకోలేక పోతున్నారో ప్రత్యేకించి వివరించనక్కర లేదనుకొంటాం.

ఇందిరమ్మ ఇళ్ల కుంభకోణంలో

# బాధ్యులపై చర్యలేవీ?

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం చేపట్టింది. ఈ పథకాన్ని అమలు చేయాల్సిన గృహనిర్మాణ శాఖ అధికారులు నెల్లూరులో భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. అధికార పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, అధికారులు కుమ్మక్కై ఇందిరమ్మ ఇళ్ల పేరుతో లక్షలాది రూపాయలు స్వాహా చేసేసారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కోటి 50లక్షల రూపాయలను స్వాహా చేయడానికి ప్రయత్నించారు. చివరి క్షణంలో వున్నతాధికారులు మేల్కొనడంతో 40 లక్షల రూపాయలు స్వాహా కాకుండా అడ్డుకోగలిగారు.

ఇందిరమ్మ పథకంలో భారీస్థాయిలో కుంభకోణం జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది.

గత ఏడాది అక్టోబర్ నెలలో జరిగిన హౌసింగ్ కుంభకోణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తిస్థాయి విచారణ జరగలేదు. కుంభకోణం జరగడానికి తెరవెనుక పలువురు సూత్రధారులు వున్నారు. ఈ సూత్రధారులపై దృష్టి సారించకుండా హౌసింగ్ ఇఇ, ఇన్‌ఛార్జి డిఇలపై మాత్రం కేసులు నమోదుచేసి చేతులు దులుపుకున్నారు గృహనిర్మాణ శాఖ అధికారులు.

స్వాహా జరిగిన కోటి రూపాయల ప్రజాధనం ఎవరెవరి చేతుల్లోకి మారిందన్న విషయంపై పోలీసులుగానీ, గృహ నిర్మాణ శాఖ అధికారులు గానీ విచారణ చేయలేదు.

రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు నగరంలో జరిగిన హౌసింగ్ కుంభకోణంపై రాష్ట్రస్థాయి అధికారిణి కె.శారదను విచారణాధికారిగా నియమించింది. ఈమె ఇప్పటికే రెండు దఫాలు నెల్లూరు వచ్చి కుంభకోణంపై విచారణ జరిపారు. రెండు దఫాలూ జరిపిన విచారణలో అధికారులను విచారించడం, రికార్డులను పరిశీలించడం వరకే పరిమితమయ్యారు.

నిజమైన లబ్ధిదారులకు బదులు బోగస్ లబ్ధిదారులను సృష్టించి బ్యాంకులలో ఖాతాలు ప్రారంభించి హౌసింగ్ నిధులను దారి మళ్లించారు. అసలు గృహాలు నిర్మించకుండానే కోటి రూపాయలు స్వాహా చేయడం జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించింది.




కుంభకోణాల కొలువు నెల్లూరు గృహనిర్మాణ శాఖ కార్యాలయం.

కోటి రూపాయల కుంభకోణం జరగడంతో కొత్తూరు సమీపంలో జరగాల్సిన గృహ నిర్మాణాలు నిలిచిపోయాయి. ఇళ్లు నిర్మించుకోవాలని కలలుకంటున్న లబ్ధిదారులకు తీవ్ర నిరాశే మిగిలింది. ఈ కుంభకోణానికి పాల్పడిన అధికారులు, అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లను నగర ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. నగరంలో 6వేల మందికి పైగా కొత్తూరు సమీపంలో ఇళ్ల స్థలాలను ఇందిరమ్మ పథకంలో భాగంగా కేటాయించడం జరిగింది.

లబ్ధిదారుల సర్వే దగ్గర నుంచి ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు అధికార యంత్రాంగం పలు విధాలుగా అవినీతి, అక్రమాలకు పూనుకున్నది. అర్హులకు బదులు అనర్హులను ఎంపిక చేయడం, ఇళ్లు వున్నవారికి, ఇళ్లు కేటాయించడం అనంతరం బోగస్ లబ్ధిదారుల పేరుతో నిధులు స్వాహా చేయడం జరిగింది.

ఈ కుంభకోణంలో అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ల ప్రమేయం వుండడంతో విచారణ ముందుకు సాగలేదన్న ఆరోపణలు కూడా వున్నాయి. కుంభకోణం బయటపడిన నేపథ్యంలో స్వాహాచేసిన కోటి రూపాయలను నిందితుల నుంచి తిరిగి రికవరీ చేస్తామని

తొరవ 14వ పేజీలో

సినిమా సమీక్ష

అల్లూరు రహీం

# కృష్ణార్జున - పరమరోత

సాహసమే జీవితం, చంద్రముఖి చిత్రాల దర్శకుడు సూపర్‌హిట్ చిత్రం చంటి కథకుడు పి.వాసు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం కూడా వహించిన పరమ చాదస్త చిత్రం కృష్ణార్జున. ఇటీవల విజయవంతమైన 'యమదొంగ' చిత్రం స్ఫూర్తిగా నిర్మాత, నటుడు మోహన్ బాబు ఈ సోషియోఫాంటసీ చిత్ర నిర్మాణానికి పూనుకొన్నట్లుంది. జాతకాలు, గ్రహచారాల ఆధారంగా వాసు రూపొందించిన కథకు పేలవమైన స్క్రీన్‌ప్లే తోడవ్వడంతో యువ సామ్రాట్ నాగార్జున ఈ చిత్రంలో నటించినా ప్రేక్షకులను సినిమాహాళ్లకు రప్పించలేకపోతూంది. కృష్ణార్జున చిత్రం జనాన్ని ఆకర్షించక పోవడానికి సవాలక్ష కారణాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి గ్రాఫిక్స్ సన్నివేశాలు. హీరోకు నీళ్లలో స్నున్నాలు కనపడడం, సముద్రం దగ్గర పూదోట పూయడం వంటి గ్రాఫిక్స్ సన్నివేశాలు ప్రేక్షకుల మనసులు రంజింప చేయలేక పోయాయి. వీటి రూపకల్పన నాసిరకంగా వుంది. మోహన్‌బాబు మొదటి సన్నివేశంలో సాయిబాబా గెటప్‌లో కనపడి మంచి నటన ప్రదర్శించాడు. చివరి సన్నివేశంలో పాటకు లంఘించుకొని ప్రేక్షకులకు వినుగెత్తించాడు.

కీరవాణి ఈ చిత్రానికి పరమ నాసిరకంగా సంగీతం సమకూర్చాడు. ఈ చిత్రంలోని ఆరు పాటల్లో ఐదు పాటలు ఒకసారి వింటే ప్రేక్షకులు అర్థం చేసుకోలేరు. గతంలో మోహన్‌బాబు నటించిన రౌడీగారి పెళ్ళాంలో సూపర్ హిట్ పాట 'యమరంజుమీద వుంది పుంజు' రీమిక్స్ కూడా సరిలేదు. మరుధూరి రాజా సమకూర్చిన మాటలు మాత్రం బాగున్నాయి. డబ్బుకు, దేవుడికి సంబంధం లేదు. మనం కష్టపడాలి... దేవుడికి ఫలితమొదలాలి; జాతకం మనిషికి కాదు... దేవుడికి వుంది. భక్తి కన్నా తలరాతకు బలమెక్కువ, మరణం ఎక్కడుందో... దేవుడక్కడే ఆలోచింపజేస్తాయి. హీరోయిన్ మమతామోహన్ దాస్ రెండు పాటలు, స్విమ్ సూట్‌లో జబర్దస్తీగా దేహప్రదర్శనకు పూనుకొన్నా యువ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'వాసు' వీటిని తీయలేకపోయాడు. బ్రహ్మానందం, భువనేశ్వరి, విష్ణు, సునీల్ మధ్య నడిచే హాస్య సరసం కుటుంబ సమేతంగా చిత్రానికి వెళ్లిన వారిని ఇబ్బంది పెడుతుంది. ఈ చిత్రంలో మాడరన్ కృష్ణునిగా నటించిన నాగార్జునలో 'డాన్' పాత్ర ఛాయలే కనిపిస్తాయి గాని 'కృష్ణుడు' కనిపించడు. చిత్రంలో మెయిన్ హీరో విష్ణును పరమ మొద్దు అనొచ్చు. ఫైట్స్‌లో మినహా మరెక్కడా విష్ణు పాత్రోచిత నటన గుర్చి చెప్పుకోలేం. నెపోలియన్, నాజర్, తనికెళ్లభరణి వంటి పెద్ద నటుల పోషణకు పాత్రలు లేకుండే. హీరోకు బామ్మగా నటించిన మనోరమ అరవ-యాగీతో ప్రేక్షకులను చంపేస్తుంది. పేరు గొప్ప... చిత్రం దిబ్బగా 'కృష్ణార్జున'ను చెప్పుకోవచ్చు.



'కృష్ణార్జున' చిత్రంలో నాగార్జున, విష్ణు

చిత్రకథలోనికి వెళ్తే నిండు గర్భిణి అయిన పిచ్చి తల్లి (సురేఖారాణి) గ్రామంలోని కృష్ణుని దేవాలయంలోకి ప్రవేశించి గర్భగుడి తలుపులు మూసుకొని అర్జున్ (విష్ణు)ను ప్రసవించి. దేవాలయంలో ఈ విధంగా జరగడం అరిష్టమని తలచిన గ్రామ పెద్దలు ఆ దేవాలయాన్ని మూసేస్తారు. చంటి బిడ్డను తీసుకొని పరాయి ఊరుకు బయలుదేరిన అర్జున్ బామ్మ (మనోరమ), కోదండం (నాజర్) ఇంట్లో వంట మనిషిగా చేరుతుంది. అక్కడే పెరిగి పెద్దయిన అర్జున్, కోదండం కుమార్తె సత్య (మమతామోహన్‌దాస్)కు తోడుగా కాలేజి వరకు వెళ్లి వస్తుంటాడు. అర్జున్ ఉత్త అమాయకుడు. ఇంట్లోని కృష్ణుని విగ్రహంతోనే అతను కబుర్లు కొనసాగిస్తుంటాడు.

ఈ దశలో పెద్ద బంగారు నగల షోరూం ప్రారంభించను తిరుగుతుండే తనికెళ్లభరణి కుమారుడు ప్రేమ్ (దేవ్)కు సత్య తారసపడుతుంది. తొలిచూపులోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. దేవ్ దగ్గర డబ్బుండడంతో సత్యతో పాటు కుటుంబీకులంతా వీరి పెళ్లికి ఒప్పుకుంటారు. నిశ్చితార్థానికి ముందు



## గ్లామర్ బొమ్మను కాను!

హైదరాబాద్‌లో కనపడిన మమతా మోహన్‌దాస్‌ను ఎలా సాగుతోంది మీ కెరీర్ అని అడిగితే పాత్రలు కొన్నిసార్లే మన వ్యక్తిగత జీవితాన్ని తాకుతుంటాయి. అన్ని సందర్భాలలోనూ అది వుండదు. నేను నిజ జీవితంలో అన్నింటా ముందుండాలని అనుకొం టాను గానీ.... ప్రతి విషయంలోనూ స్వార్థాన్ని పెంచేసుకుని... అలా కూర్చుండిపోయే మనస్త త్వం అయితే కాదు. కేవలం గ్లామర్ డాల్‌గా కనిపించడం నాకిష్టం లేదు. ఏ పాత్రనైనా చేస్తా. నేను ఇప్పటికే మళయాళం, కన్నడ, తమిళ చిత్రాల్లో చేసేశాను. కథ బాగుంటే, అందులో నా పాత్ర బాగుంటే ఏ భాషయినా చేయ డానికి తాను సిద్ధమే నంది.

## మాండలిన్‌పై మీరా ప్రేమ!



ప్రముఖ మాండలిన్ విద్వాం సుడు, తెలుగువాడైన యు.శ్రీనివాస్ సోదరుడితో హీరోయిన్ మీరాజాస్మి న్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ యువకుడి పేరు రాజేష్. అన్నలాగే అతనూ మాండలిన్ విద్వాంసుడు. మీరాజాస్మిన్ తరచూ అతని కచేరీలకు హాజరవుతూ, ఆయనపై ప్రేమను పెంచుకొంది. మీరా, రాజేష్ తరచూ ముచ్చటించుకొంటున్నారని ఆ మధ్యన తమిళ పత్రికలు కోడైకూశాయి. నేపాలీ అనే సినిమా షూటింగ్ కోసం మీరా ఊటీ వెళ్లింది. అక్కడికి రాజేష్ వెళ్లి ఆమెతో కాలక్షేపం చేశారని కూడా వార్తలొచ్చాయి. వాటిని ఇరువర్గాలు ఖండించలేదు. అంగీకరించలేదు. ఇటీవల మీరాజాస్మిన్ కేరళ రాజధాని తిరువనంతపురంలో విలేకర్లతో ముచ్చటించింది. అప్పుడు మాండలిన్ రాజేష్ ప్రస్తావన వచ్చింది. రాజేష్ గొప్ప విద్వాంసుడు. ఆయన సహచర్యం నాకు భగవంతుడు ఇచ్చిన వరం అని ప్రకటించింది. దీంతో వాళ్లిద్దరూ ప్రేమలో వున్నారన్న విషయం వెల్లడయ్యింది. రాజేష్ గూర్చి చెబుతూ ఆయన వేల మంది ముందు కచేరి చేస్తుంటే నేను అలౌకిక ఆనందానికి లోనవుతుంటాను అని చెప్పింది. త్వరలోనే తమ పెళ్లి బాజా మోగబోతోందని మీరా సూచన ప్రాయంగా తెలిసింది.

## నన్ను కాదు... నా నటన చూడండి!



హీరోయిన్‌గా, ఐటంగర్ల్‌గా ముమైత్‌ఖాన్ బిజీగా వుంది. షూటింగ్ గ్యాప్‌లో కనపడిన ముమైత్‌ను భవిష్యత్తులో ఎటువంటి పాత్రలు చేస్తారంటే; నాకు వచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొం టాను. నేను చాలా పొదుపుగా బట్టలు వేసుకుంటున్నానని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఎందుకు వారు అలా అను కుంటున్నారో నాకు తెలీదు. నేను ధరించే దుస్తులు వైపు కాకుండా నా నటనను వారు గుర్తించాలి. కథానుగు ణంగా నా పాత్ర వుందా లేదా అన్నది చూడండి. నేను జీవన భృతికోసం ఈ వుద్యోగాన్ని ఎంచుకొన్నాను. నా సంపా దన మీదే నా కుటుంబం బతుకు తుంది. బాలీవుడ్‌లో అవకాశం వస్తే అక్కడకు వెళ్లి వస్తాను. ఇప్పటివరకు నేను సంపాదిం చిందంతా ఇక్కడే. కాబట్టి పొరపాటున కూడా హైద రాబాద్‌ను వదలి వెళ్లనని ముమైత్ స్పష్టం చేసింది.

## స్విమ్ సూట్ వేసుకోను!



ఏడెనిమిదేళ్లుగా హీరోయిన్‌గా కొనసాగుతున్న స్నేహ ఈ యేదాది మూడు తెలుగు చిత్రాల్లో నటిస్తోంది. నీ సుఖమే నే కోరుతున్నా, అదివిష్ణు, పాండురంగడు చిత్రాలతోపాటు తమి ళంలో మరో రెండు సినిమాలు, మళ యాళంలో ఒక చిత్రం ప్రస్తుతం స్నేహ చేతిలో వున్నాయి. సినిమా కథల్ని ఎంచుకునేటప్పుడు మీ ప్రాధాన్యం దేనికంటే; కుటుంబం అంతా కూర్చొని నేను నటిస్తున్న ఈ సినిమాను చూడ గలరా? అనేది ఆలోచిస్తాను. కథకు అవసరమని చెప్పి స్విమ్‌సూట్‌లో చేయమంటే; నో అంటాను.. ఎందు కంటే కథకు ఏవి అవసరమో నాకు అర్థమవుతుంటాయి కదా? పొరపా టున కూడా స్విమ్‌సూట్‌లో కనిపించ నని స్నేహ స్పష్టం చేసింది.

## రోబోలో ఐశ్వర్య



తమిళ దర్శకుడు శంకర్, రజనీ కాంత్ హీరోగా ప్రతిష్టాత్మకంగా తీస్తున్న రోబోలో ఎవరు హీరోయిన్ అన్న చర్చ ఈ మధ్య జోరుగా సాగింది. నిన్న మొన్నటి వరకు దీపికాపడుకొనే హీరోయిన్ అన్నారు. రోబో స్క్రిప్ట్ ప్రస్తుతానికి ఐశ్వర్యరాయ్ దగ్గర ఆగింది. రజనీ, శంకర్ క్రేజీ కాంబినేషన్‌ను దృష్టిలో వుంచుకొని ఐశ్వర్యరాయ్ ఈ చిత్రంలో నటించను గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈమె అడిగిన కోటిన్నర పారితోషి కానికి నిర్మాతలు ఒప్పుకొన్నా రట. ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా ముగిశాయి. దీంతో తొలిసారి రజనీ, ఐష్ కాంబినేషన్‌కు నాంది పలికి నట్లయ్యింది. జీన్స్ తర్వాత శంకర్ దర్శకత్వంలో ఐశ్వర్యరాయ్ నటిస్తున్న చిత్రం ఇదే. ఈ చిత్రంలో మరో నాయికను ఎంపిక చేయవలసి వుంది. బహుశా ఆ అదృష్టం నయనతారకు దక్కే అవకాశాలున్నా యని భావిస్తున్నారు. దాదాపు 120కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కబోతున్న ఈ చిత్రాన్ని ఎరోస్ మల్టీమీడియా సంస్థ, ఐయంకరన్ ఇంటర్నేషనల్ సంస్థలు సం యుక్తంగా నిర్మిస్తున్నాయి.

# కృతజ్ఞతాభివందనములు


శ్రీమతి సోనియా గాంధీ


శ్రీ మన్మోహన్ సింగ్


శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి


శ్రీ ఇమ్రాన్ రెహ్మాన్ కిద్వాయి
ఏఐసిసి మైనారిటీసెల్ ఛైర్మన్


శ్రీ సిరాజుద్దీన్
ఎపిసిసి మైనారిటీసెల్ ఛైర్మన్


శ్రీ జనార్ధన్‌రెడ్డి


శ్రీమతి రాజ్యలక్ష్మి


శ్రీ ఆనం రామనారాయణరెడ్డి


శ్రీ ఆనంవివేకానందరెడ్డి


శ్రీమాగుంట శ్రీనివాసులరెడ్డి


శ్రీమతి మాగుంట పార్వతమ్మ



నెల్లూరు జిల్లా కాంగ్రెస్ మైనారిటీసెల్ ఛైర్మన్‌గా నన్ను నియమించేందుకు
కృషిచేసిన బడుగు బలహీన వర్గాలనేత, కేంద్ర మంత్రివర్యులు
**శ్రీమతి పనబాక లక్ష్మి గారికి**
సహకరించిన జిల్లా మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ MP లకు,
MLA లకు, MLC లకు మరియు **నేదురుమల్లి దంపతులకు,**
**ఆనం సోదరులకు,** పార్టీ నాయకులకు హృదయ పూర్వక
ధన్యవాదాలు తెలియజేస్తూ మైనారిటీల అభివృద్ధికి
అహర్నిశలు కృషిచేస్తానని మనవి చేసుకుంటున్నాను.

తేది 10-02-2008 ఉదయం 10-00 గంటలకు నెల్లూరు ఇందిరాభవన్‌లో జరుగనున్న ప్రమాణస్వీకారోత్సవమునకు విచ్చేయవలసిందిగా మైనారిటీ పెద్దలకు, సోదరులకు, కార్పొరేటర్లకు, కౌన్సిలర్లకు, పార్టీ కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ఇదే నా హృదయపూర్వక ఆహ్వానము.

**శ్రీమతి పనబాక లక్ష్మి**
కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ
సహాయ మాత్యులు

**సయ్యద్ అక్రమ్ మొహిద్దీన్ అహ్మద్**
నెల్లూరు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఛైర్మన్
ఫౌండర్ ప్రెసిడెంట్ అల్‌హుదా పాలిటిక్నిక్
సెల్ : 9440567528



*Unique Buy Back Offer From*

SAROVAR GREEN FIELDS

# SAROVAR GREEN FIELDS

Near Gangotri Green Fields
After HADA Limits on
Hyderabad to Bangalore NH-7

జీవితంలో ప్రతిక్షణం అమూల్యమైనది
ఏదైనా కోల్పోవడానికి క్షణం పట్టదు
దాన్ని తిరిగి సాధించాలంటే దశాబ్దమైనా చాలకపోవచ్చు
కాని హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ
విమానాశ్రయానికి అతి చేరువలో రియల్ ఎస్టేట్ రంగంలో రారాజు
నెల్లూరీయుడు లయన్ డాక్టర్ సర్వేపల్లి భార్గవ్‌రామ్ ప్రారంభించిన
సరోవర్ గ్రీన్ ఫీల్డ్ లో భూమిని కొనండి...

**ఏ రియల్ ఎస్టేట్ వెంచర్‌లోనూ లేని విధంగా "బై బ్యాక్" సదుపాయాన్ని మీ స్వంతం చేసుకోండి.**

ఇప్పటికిప్పుడు మీరు సరోవర్ గ్రీన్ ఫీల్డ్స్‌లో భూమిని
కొనుగోలు చేస్తే రెండేళ్ల తర్వాత మార్కెట్ ఒడిదుడుకులతో
సంబంధం లేకుండా కంపెనీనే తిరిగి ఆ భూమిని రెండింతల ధరతో కొంటుంది.

ఇటువంటి ఛాన్స్... మిస్సయితే మళ్లీ మళ్లీ రాదని ఘంటాపథంగా చెబుతున్నాం.

**వివరాలకు సంప్రదించండి : 9989122638**



Dr. Bhargavram Sarvepalli
Chairman & Managing Director

venture from :

JAHNAVI

Jahnavi Infrastructure Ltd.
Flat No. 102, 'A' Block, Maheswari Towers, Opp. Music World,
Road No.1, Banjara Hills, Hyderabad - 34.
E-mail : jahnavi_realtors@yahoo.co.in
web: www.jahnaviinfrastructures.com